# నవ్య కథాశిల్పి
# బి.ఎస్. రాములు

## కథా విశ్లేషణ

రచన

**విహారి**



# నవ్య కథాశిల్పి

## బి.ఎస్.రాములు

### కథా విశ్లేషణ

విహారి (జె.ఎస్. మూర్తి)

విశాల సాహిత్య అకాడమి
హైదరాబాద్ - 500 013

# నవ్య కథాశిల్పి బి.ఎస్.రాములు

రచన – విహారి (జె.ఎస్. మూర్తి)

Navya Katha Shilpi B.S.Ramulu
by Vihari ( J.S. Murthy )

Vihari ( J.S. Murthy )
D.No. 16-11-310/12/A/1/1, Ganesh Temple Street
Saleemnagar-2, Malakpet, Hyderabad-500 036.
Ph : 040-24552117, 9848025600

B.S.Ramulu
201, Sulekha Golden Towers
2-2-186/53/5, Rama Krishna Nagar
Bagh Amberpet, Hyderabad - 500 013

Ph. 8331966987
e-mail : bsramulu@gmail.com
google search : bsramulu

ఆప్కో మాజీ అధ్యక్షులు శ్రీ గడ్డం జగన్నాథంగారి
ఆర్థిక సహకారంతో ప్రచురించబడినది.

First Edition : 2014
Pages: 224

Printed at: Om Sai Graphics, Hyd.
Ph: 040-27560003, 27564141

Publishers & Distributors:

**Vishala Sahithya Academy**
201, Sulekha Golden Towers
2-2-186/53/5, Rama Krishna Nagar
Bagh Amberpet, Hyderabad - 500 013
Ph. 08331966987

Price: **Rs.160**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | మిత్రవాక్యం - నిజాం వెంకటేశం | 9 |
| | కథ కథకుని చూపు - విశ్వబంధు ఆనంద | 12 |
| | సందర్భం - విహారి | 19 |
| 1. | బి.ఎస్.జీవనరేఖ | 21 |
| 2. | కథా వస్తు విస్తృతీ, వైవిధ్యం | 25 |
| 3. | శిల్ప సౌందర్యం కొన్ని పార్శ్వాలు | 65 |
| 4. | బి.ఎస్. కథల్లో శిల్ప రీతులు | 75 |
| 5. | బి.ఎస్. కథల్లో సన్నివేశకల్పన | 87 |
| 6. | బి.ఎస్. కథల్లో పాత్రచిత్రణ - సంభాషణా ఔచిత్యం | 95 |
| 7. | బి.ఎస్. కథల్లో సంఘర్షణ - వర్ణనలు | 101 |
| 8. | బి.ఎస్. కథల్లో ముగింపులు | 105 |
| 9. | పాత్రచిత్రణ కొన్ని ప్రత్యేక పాత్రలు | 117 |
| 10. | కథా నిర్మాణ రీతులు | 131 |
| 11. | భాషా, శైలీ, పలుకు(బడి) | 145 |
| 12. | వస్తు శిల్ప మేళవింపు- 'నవ్య కథాశిల్ప' ఆవిష్కరణ | 151 |
| 13. | చారిత్రక, సామాజిక పరిణామ చిత్రణ | 160 |
| 14. | స్థల కాలాల నిర్దిష్టత | 172 |
| 15. | నేత, కలనేత, ఆకలి నేత! | 179 |
| 16. | బి.ఎస్. కథల్లో స్త్రీలు 'ఆకాశంలో సగం' కన్నా ఎక్కువ | 185 |
| 17. | కథ కథారచన కథకులు బి.ఎస్ అభిప్రాయాలు ఆకాంక్షలు | 196 |
| 18. | సమాజం దేహంగా, తెలంగాణ ప్రాణంగా- బహుముఖ సాహితీమూర్తి | 203 |
| 19. | అనుబంధం బి.ఎస్.కథానిక-బతుకు నేర్పిన పాఠం | 211 |
| | గ్రంథకర్త, స్వీకర్తల పరిచయం | 217 |

# కథ

# కథకుని చూపు

1

ఇది కథగురించి కథకుని చూపు. ఇది బి.ఎస్. రాములు కథలపై విహారి రాసిన విశ్లేషణ. ఇది విహారి అందించిన కథా విశ్లేషణ గురించిన 'కథకుడి పాఠాలు'. పాఠకులు కథలు చదవడంలో అవగాహన పెంచుకోవడంలో, తద్వారా అనేక విషయాలను తెలుసుకోవడంలో ఈ గ్రంథం ఎంతగానో ఉపయోగపడుతుంది. కథతోపాటు కథకుడి హృదయాన్ని, లక్ష్యాల్ని వెల్లడి చేసే ఇలాంటి గ్రంథం పాఠకులతో పాటు రచయితలకు ఎంతో ఉపకరిస్తుంది. కథను కథకుడిని పాఠకులకు, సాహితీవేత్తలకు మరింత సన్నిహితం చేస్తుంది. స్నేహాన్ని, అభిమానాన్ని చిక్కబరుస్తుంది.

తెలుగు సాహిత్యంలో 'సాహిత్య విమర్శ' తాలూకు 'చూపు' ఎక్కువ. ప్రాచీన సాహిత్యంలో 'కావ్య ప్రశంస', 'అలంకార శాస్త్ర' 'చూపు' ఎక్కువ. ఆధునిక ప్రపంచ సాహిత్యంలో 'సాహిత్య ప్రశంస', 'సౌందర్య శాస్త్రం' (ఈస్తటిక్స్) తాలూకు 'చూపు' ఎక్కువ.

'ఈస్తటిక్స్' అనే సౌందర్య శాస్త్రం ఆధునిక సాహిత్యంలో ప్రపంచ వ్యాప్తంగా మహోన్నతంగా ఎదిగింది. తెలుగులో 'సాహిత్య విమర్శ' ఎక్కువ. 'ఈస్తటిక్స్' రీత్యా సాహిత్య పరిశీలన చేయడం తక్కువ.

విశ్వవిద్యాలయాల్లో ఎం.ఫిల్, పిహెచ్‌డి పరిశోధకులు చేసే పరిశోధన సాధారణంగా సాహిత్య విమర్శ పరిధిని అధిగమించి 'సాహిత్య ప్రశంస', 'అలంకార శాస్త్ర' పరిధిలోకి విస్తరిస్తుంది. పత్రికలో వచ్చే వ్యాసాలు, అలాంటి వ్యాసాలతో వెలువడే సంపుటాలు, సంకలనాలు సాహిత్య విమర్శకే పరిమితం కావడం గమనించవచ్చు. సోవియట్ రష్యా నుండి 1985లో అనుకుంటాను

వి.బొరేవ్ రాసిన 'ఈస్తటిక్స్' అనే గొప్ప గ్రంథం ఇంగ్లీషు అనువాదం వెలువడింది.

'ఈస్తటిక్స్' లేకుండా జ్ఞాన శాస్త్రం లేదు. ఇంద్రియ సంవేదనల ద్వారా పంచేంద్రియాలు అని చెప్పబడిన అష్టేంద్రి యాల ద్వారానే స్పందనలు... ఆ క్రమంలో తెలివిడి, 'ఎరుక క్రమం' పెరిగి జ్ఞానంగా మారుతుంది. ఇలా 'ఈస్తటిక్స్' అనే సౌందర్య శాస్త్రం అనేక శాస్త్రాలను ఇముడ్చుకున్న శాస్త్రం. సాహిత్యాన్ని, కళల్ని పరిశీలించడంలో మనస్తత్వ శాస్త్రాన్ని, సంగీత సాహిత్య కళా శాస్త్రాల్ని, పరివర్తన శాస్త్రాల్ని, ప్రకృతి, సమాజ శాస్త్రాలను, సూత్రాలను, దృక్పథాలను, తన పరిధిలోకి తీసుకుం టుంది. 'సౌందర్య శాస్త్రం' అభివృద్ధి చెందినపుడే సాహిత్యం, కళలు, మహోన్నతంగా వికసిస్తాయి.

కథలు ఎలా రాయాలో, ఎలా రాస్తారో, ఎన్ని విషయాలను ఆయా కథలు నేపథ్యంగా కలిగివుంటాయో, శిల్పంలో భాగంగా సామాజిక, తాత్విక, మనస్తత్వ శాస్త్ర, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను ఎలా అంతర్లీ నంగా పొందు పరుస్తారో, పొందుపరుచాలో... కథ చదివితే ఎన్ని విషయాలు తెలుసుకో వచ్చో, ఎన్ని విషయాలు తెలుసుకోవాలో అనే వివేచనను పెంచే గ్రంథం ఇది. విహారి వందలాది కథలు రాసి, వేలాది కథలు చదివి పెంచుకున్న అనుభవ సారాన్ని విశ్లేషణా పరిశీలనను ఒక మహోన్నత 'అలంకార శాస్త్రం'గా ఈ గ్రంథాన్ని రూపు దిద్దడంలో అన్వయించుకున్నారు. అలా ఇది విహారి గారు రాసిన 'కథా విశ్లేషణకు కథకుడి పాఠాలు'గా రూపొందింది. వీరు రాసిన 'కథాకృతి' మూడు సంపుటాలు మూడు వందల కథల, కథకుల, పరిచయాలు, పరామర్శలు, వాటి అనుభవాలు పాలమీగడ పేరుకొన్నట్టుగా ఈ గ్రంథంలో చిక్కగా పరుచుకుంది.

2

ఒక రచయితల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షునిగా, ఒక చారిత్రక అవసరంగా కథా రచన ఎలా చేయాలో అని ఉద్దేశిస్తూ... బి.ఎస్. అనేక కథా శిక్షణ శిబిరాలను నిర్వహించారు. శిక్షణా తరగతుల్లో కొన్ని లోపాలు... ముఖ్యంగా వక్తలు ఎవరికి తోచింది వాళ్లు చెప్తూ పోతారు. యువ

రచయితలకు అందించాల్సిన అనేక కోణాలు, ఇంకా మిగిలిపోతుంటాయి. ఇందుకు పరిష్కారంగా పాఠ్య ప్రణాళిక అవసరం అనుకున్నారు బి.ఎస్. అలా 'కథల బడి – కథా సాహిత్య అలంకార శాస్త్రం' అనే గ్రంథాన్ని 1998లో ప్రచురించారు. అది వందలాది యువ రచయితలకు మార్గ దర్శనం చేసిందని వారి సంభాషణల్లో తెలిసింది. ఆ పుస్తకం అచ్చువేశాక శిక్షణా తరగతులు అవసరం లేదనుకున్నారు. అయినా 2004లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మూడు రోజులపాటు కథా శిక్షణా శిబిరాలను నిర్వహించారు. రాజధాని కావడంవల్ల సుమారు 70 మంది ప్రసిద్ధ సాహితీవేత్తలు తమ అభిప్రాయాలను, సందేశాలను కథారచనలోని వస్తువు, శిల్పం గురించి, తమకు నచ్చిన కథల గురించి అనేక అంశాలను బోధించారు.

1998లో వెలువడిన 'కథల బడి కథా సాహిత్య అలంకార శాస్త్రం' కాపీలు తొందరలోనే అయిపోయాయి. పునర్ముద్రణ అవసరం ఏర్పడింది. 2003 నుండి రెండో ముద్రణ వేయాలని బి.ఎస్. కంపోజ్ చేయించి ఉంచారు. అయితే అందులో ఉదహరించిన కథలు, రెండో ముద్రణ నాటికి పాఠకులకు అందుబాటులో లేకుండా పోయాయి. అందువల్ల ఉదాహరణలను మార్చాల్సిన అవసరం ఏర్పడింది. అంటే మొదటి ముద్రణ ప్రతిని సుమారుగా మొత్తం మళ్ళీ కొత్తగా రాయడం. ఆ పని కూడా కొంత చేసినాక తొలి ముద్రణ పుస్తక స్వభావం మౌలికంగా మారాల్సిన అవసరం కనిపించింది.

3

సుప్రసిద్ధ సాహితీవేత్త, పత్రికా సంపాదకులు, మిత్రులు కల్లూరి భాస్కరం గారు నగ్నముని రాసిన 'కొయ్యగుర్రం' వచన కవితా కావ్యం పై సుదీర్ఘమైన విశ్లేషణను పుస్తకంగా వెలువరించారు. ఆచార్య చేకూరి రామారావు గురజాడ 'ముత్యాల సరాల' గురించి పుస్తకం వెలువ రించారు. కాళీపట్నం రామారావు రాసిన 'యజ్ఞం' కథపై పలువురి వ్యాసాలతో హైదరాబాద్ బుక్ ట్రస్ట్ తరఫున ఒక పుస్తకమే వెలువడింది.

విశ్వవిద్యాలయాల్లో పరిశోధకులు ఎం.ఫిల్, పిహెచ్‌డి పరిశోధనల ద్వారా ఆయా ప్రక్రియలపై విశేష పరిశోధనలు చేసి, అనేక అంశాలను,

ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు. కె. శివారెడ్డి కవిత్వంపై మిత్రుడు పెన్నా శివరామకృష్ణ చక్కని విశ్లేషణను ఒక గ్రంథంగా ప్రచురించారు. గజల్లపై కూడా పెన్నా శివరామకృష్ణ చక్కని విశ్లేషణతో మరో గ్రంథం వెలువరించారు.

వ్యాసుడు రాసిన 'భగవద్గీత'పై అనేక కోణాల్లో ఎన్నో ప్రశంసలు, విశ్లేషణలు, వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. అనేక భాషల్లో భగవద్గీతపై వెలువడిన విశ్లేషణలు, వ్యాఖ్యానాలు ఆయా వ్యాఖ్యాతల, విశ్లేషకుల ప్రతిభను, పాండిత్యాన్ని, సామర్థ్యాన్ని, ప్రత్యేక కోణాల్ని, అభిప్రాయాల్ని వారివారి స్థలకాలాల అభిరుచుల, అవసరాలను అనుసరించి వెలువడిన విషయం తెలిసిందే. బుద్ధుని బోధనలను, జీవిత చరిత్రను ఇలాగే అనేక కోణాలలో విశ్లేషిస్తూ, వ్యాఖ్యానిస్తూ, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో గ్రంథాలు వెలువడ్డాయి. డా. బి.ఆర్. అంబేద్కర్ 'బుద్ధుడు – బౌద్ధ ధర్మం' అనే పేరిట ఒక గొప్ప గ్రంథాన్ని రాయడంతోపాటు, నవబౌద్ధానికి ప్రాతిపది కగా నిలిపారు. ఎం.ఫిల్, పిహెచ్‌డి పరిశోధనలు కూడా ఇలా ఆయా రచనల నుండి అనేక కోణాలను నూతనంగా వెలికితీసి తమ 'సిద్ధాంతం' (డాక్టర్ అంటే సిద్ధాంత వేత్త, సిద్ధాంతి అని అర్థం) రూపొందిస్తారు. బి.ఎస్. రాములు రచనలపై ఆరు ఎం.ఫిల్, ఒక పిహెచ్‌డి పరిశోధనలు జరిగాయి. కొన్ని పుస్తకాలుగా వెలువడ్డాయి. ఇంకా పరిశోధనలు సాగుతున్నాయి. వారికి ఈ గ్రంథం కొత్త 'చూపు'ను ఇస్తుంది.

ఇలా అనేక మౌలిక రచనలపై పలువురు పలు కోణాల్లో తమ విశ్లేషణలు అందించారు. ఆయా వ్యాఖ్యానాలు, విశ్లేషణలతో నిరంతరం కొత్త అర్థాలతో, కొత్త అవసరాలకు అనుగుణంగా క్లాసిక్స్ ప్రాసంగికం అవుతుంటాయి. చరిత్ర కూడా నిరంతరం పునర్వ్యాఖ్యానించ బడుతుంది. సామాజిక చరిత్రను, పరిణామా లను తెలిపే కథా నవల సాహిత్యం కూడా ఇలా నిరంతరం పునర్వ్యాఖ్యానించ బడుతూ విశ్లేషించబడుతుంటాయి. అలా వేదాలు, రామాయణ, మహాభారత, పురాణాలు, బౌద్ధ అట్టకథలు, కథాసరిత్సాగరం, గాథాసప్తశతి మొదలుకొని ఆధునిక సాహిత్యం దాకా ఎప్పటికప్పుడు కొత్త అర్థాలతో, వ్యాఖ్యానాలతో, ప్రశంసలతో ముందుకు వస్తుంటాయి.

## 4

ఈ పుస్తకానికి విహారిగారు 'నవ్యకథా శిల్పి బి.ఎస్. రాములు కథా విశ్లేషణ' అనే పేరు నిర్ణయించారు. ఆ కోణంలో బి.ఎస్. కథల నుండి అనేక కోణాలను, పార్శ్వాలను వెలికి తెచ్చారు. వ్యాఖ్యానించారు. ప్రశంసించారు, విశ్లేషించారు. అలా **'కథానికల పరిచయం, పరామర్శ, విశ్లేషణ - ప్రవాహినీ వ్యాఖ్య'**గా రూపొందించారు. కథలోని తాత్విక, సామాజిక నేపథ్యాలను, శైలీ, శిల్ప వైవిధ్యాన్ని, మానవ సంబంధాల పరిణామాలను, ప్రత్యేక పాత్రల విశిష్టతను చర్చించారు. ఇవన్నీ కలిసి ఈ పరిశోధనా గ్రంథం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఇలా... ఈ కోణంలో... బి.ఎస్. నుండి 'కథల బడి కథా సాహిత్య అలంకార శాస్త్రం' మొదటిదైతే... రెండవది 'కథా రచనకు కథకుడి పాఠాలు'. ఆ వరుసలో విహారిగారి 'నవ్యకథా శిల్పి బి.ఎస్. రాములు - కథా విశ్లేషణ' మూడవదిగా పేర్కొనవచ్చు. విహారి గారి ఈ గ్రంథం కథా పఠనానికి, పరిశీలనకు, పాఠకులకు, పరిశోధక విద్యార్థులకు, కథకులకు ఒక పీజీ కోర్సులాగ రూపొందింది.

విహారిగారు సీనియర్ సుప్రసిద్ధ కథకులు, సమీక్షకులు కావడం వల్ల విశ్లేషణ అద్భుతంగా... ఎంతో బాగా వచ్చింది. అది వారి సహృదయ సంస్కారాన్ని, విశ్లేషణా ప్రతిభని, సామర్థ్యాన్ని తెలుపుతుంది. 500కు పైగా కథలపై, కథకులపై ప్రత్యేక విశ్లేషణా వ్యాసాలు రాసిన విహారి తమ భావ విశ్లేషణ సంపదను, అధ్యయన, అనుభవ సంపదను ఒక్కచోట కుప్ప పోసినట్లుగా ఈ గ్రంథంలో పొందుపర్చడం గమనించవచ్చు.

ఇందులో పేర్కొన్న మూడు కథల సంపుటాల్లోని 47 కథలను చదివి, ఆ తర్వాత ఈ విశ్లేషణ చదివి మళ్లీ ఆ కథలు చదివి మళ్లీ ఈ విశ్లేషణ చదివే ఎక్సర్‌సైజ్ చేస్తే ఎన్ని అంశాలు బోధపడతాయో...!

బి.ఎస్. మొహమాటంతో చెప్పని, చెప్పలేని అంశాలను, ఊహించని పార్శ్వాలను, కోణాలను కూడా అనేక విధాలుగా విశ్లేషించి వ్యాఖ్యానించి ప్రశంసించారు విహారి ఈ గ్రంథంలో. వ్యాసుడు తన 'భగవద్గీత'పై, మహాభారతంపై, వాల్మీకి తన రామాయణంపై వచ్చిన వందలాది

వ్యాఖ్యానాలను, ప్రశంసలను, విశ్లేషణను, నూతన అర్థాలను, అన్వయాలను, సమన్వయాలను కొత్తవి చేర్చి తిరిగి రాయడాన్ని చూస్తే ఎంత సంతోషించేవారో... విహారి విశ్లేషణ అలాంటిదే...

'ఈస్తటిక్స్', 'అలంకార శాస్త్ర' పరిధికి సంబంధించిన ఉన్నతమైన వ్యాఖ్యానాలు, విశ్లేషణలు నూతన అర్థాలు, అన్వయాలతో తెలుగు కథకుల గురించి ఇలాంటి గ్రంథాలు రావడం ఎంతో అవసరం. 10-15 మంది విహారిలాగ రాసే సహృదయ సంస్కారం, అధ్యయనం, అనుభవం ఉన్నవాళ్లు తెలుగు సాహిత్యంలో ఎదిగితే, తెలుగు కథా సాహిత్యం నూతన ఒరవడిలో ముందుకు సాగుతుంది. కథకులు ఎదుగుతారు. కథలు చదివే పాఠకుల అవగాహన పెరుగుతుంది. ప్రపంచ సాహిత్యంలో తెలుగు కథ తీరేమిటో, ప్రత్యేకత ఏమిటో తెలుస్తుంది. తద్వారా ఆయా కథలను వారి వారి భాషల్లోకి అనువదించుకుంటారు.

ఇలా 'ఈస్తటిక్స్'లో భాగంగా కథలపై, నవలలపై వచ్చే విశ్లేషణలు, వ్యాఖ్యానాలు, ప్రశంసలు, నూతన అన్వయాలు, కథా ప్రక్రియ ద్వారా తెలుగు సమాజాన్ని ప్రపంచం తెలుసు కునేవిధంగా, విస్తరించే విధంగా ఉపయోగ పడుతుంటాయి. మీలాంటి ఒకరిద్దరి ముందుమాటలు చేర్చి ఈ పుస్తకం ప్రచురిస్తే బాగుంటుందని విహారిగారి ఆకాంక్ష. అందుకని ఈ పీఠిక.

**– విశ్వబంధు ఆనంద**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Navya+Katha+Silpi+B+S+Ramulu**

* * *